
ప్రజాశక్తి
శనివారం 8 జూన్ 2024 8 పేజీలు




తిరుపతి చిత్తూరు

శ్రీవారి సేవలో ప్రముఖులు



శ్రీవారి ఆలయం ఎదుట ముఖేష్ కుమార్ మీనా

ప్రజాశక్తి- తిరుమల: ఏపీలో ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను ప్రొఫెషనల్ పద్ధతిలో నిర్వహించామన్నారు. కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం బాధ్యతలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పూర్తవ్వడంతో తిరుమల శ్రీవారికి ధన్యవాదాలు చెప్పినట్లు తెలియజేశారు.

ఏపీకి స్వర్ణయుగం: నటుడు శివాజీ



ఏపీకి స్వర్ణయుగం మొదలైందని, కూటమి ప్రభుత్వంలో ఏపీ అద్భుతమైన ప్రగతి సాధిస్తుందని, శ్రీవారు ఇప్పుడు కళకళలాడుతున్నారని సినీ నటుడు శివాజీ అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ భగవంతుడి దగ్గర డ్రామాలు చేస్తే ఇదే శిక్ష అన్నారు. పోలవరం, అమరావతిపై మాటిచ్చిన వారికి ఎలాంటి పాఠం నేర్పించారో అందరూ చూస్తున్నారని అన్నారు.

జీవో నెంబర్ 177ను రద్దు చేయాలి

యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : యుటిఎఫ్ మధ్యంత కౌన్సిల్స్ సమావేశం గూడూరు పట్టణంలోని పెన్షనర్ భవనంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంటనే జీవో నెంబర్ 177 రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాలల వ్యవస్థను కొనసాగించాలని పాఠశాలల విలీనం రద్దు చేయాలని కొత్త ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి నవకోటి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్లో ఉన్న ఆర్థిక బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు చదవ గలిగిన బోధనామాధ్యం వారికి నచ్చిన విధంగా ఎంచుకునే సౌలభ్యం కల్పించాలని పేర్కొన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాలరెడ్డి మాట్లాడుతూ దాదాపు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న విద్యారంగం పైన ప్రత్యేకశ్రద్ధ కనబరచాలని కోరడం జరిగిందని, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఉపాధ్యాయుల పెండింగ్ మెడికల్ బిల్లులు, ఉపాధ్యాయ సంక్షేమం వైపు కూడా కాస్త దష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం నూతన ప్రభుత్వానికి వారు శుభాకంక్షలు తెలిపారు. సమావేశంలో తిరుపతి జిల్లాల 36 మండల శాఖల కార్యకర్తలతో రాబోయే నూతన విద్యాసంవ్సరానికి కావలసిన సన్నద్ధత గురించి చర్చించడం జరిగింది. యూటీఎఫ్ నాయకులు సుధీర్ సింగ్, మోహన్ , తదితరులు పాల్గొన్నారు.

ఎల్లప్పగుంటకు ఎసరు



ప్రజాశక్తి- శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంకు సంబంధించిన ఆస్తులను కాపాడడంలో అటు అధికారులు, ఇటు ధర్మకర్తల మండలి పూర్తిగా విఫలమైంది. ఆస్తులు ఒక్కొక్కటిగా అన్యాక్రాంతం అవుతున్నా ఎవరూ స్పందించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. తాజాగా గిరి ప్రదక్షిణం మార్గంలోని ఎల్లప్ప గుంటను కొందరు ఆక్రమిస్తున్నారు. తొట్టంబేడు మండలం చిట్టత్తూరు రెవెన్యూకు సంబంధించిన ఎల్లప్పగుంటను, దానికి సమీపంలోని భూమిని చదును చేసే పనిలో పడ్డారు ఆక్రమదారులు. ఆలయ ఆస్తులను కాపాడాల్సిన ఒక ధర్మకర్త తన డ్రైవర్ పేరుతో ఆక్రమణకు దిగినట్లు సమాచారం. ఇందుకు కొందరు సిబ్బంది కూడా సహకరిస్తున్నారని అంటున్నారు. రూ.16కోట్ల రూపాయలతో గిరి ప్రదక్షిణ సిమెంట్ రోడ్డు నిర్మాణం జరిగింది. దీంతో ఈ ప్రాంతంలో భూమి విలువ బాగా పెరిగింది. ఇదే అదనుగా గుంటను, సమీపంలోని భూమిని ఆక్రమించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి సమీపంలోనే గుగ్గిళ్లవ్వ విగ్రహం, అతిథి మండపం ఉన్నాయి. అధికారులు ఇప్పటికైనా పరిశీలించి చర్యలు తీసుకొని విలువైన స్థలాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గత పాలనకు భిన్నంగా కొనసాగించాలి

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి

సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం గత పాలనకు భిన్నంగా వ్యవహరిస్తూ ప్రజాసమస్యలపై దష్టి పెట్టాలని సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు తెలిపారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జిల్లా సమావేశం సురేంద్రన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడే ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడబోయే ప్రభుత్వం

2లో

వైఎస్సార్‌సీపీ ప్రచార రథానికి నిప్పు

దర్యాప్తు చేస్తున్న పోలీసులు



వైసిపి ప్రచార రథాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: చిత్తూరు –పుత్తూరు జాతీయ రహదారి 49 కొత్తపల్లి మిట్టలోని దీపిక కళ్యాణ మండపం ఎదురుగా పార్కింగ్ చేసి ఉన్న వైఎస్ఆర్సిపి ప్రచారరథాన్ని గురువారం రాత్రి ఎవరు గుర్తు తెలీని దుండగులు ధ్వంసం చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు... మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లిమిట్ట దీపిక కళ్యాణ మండపం ఎదురుగా పార్కింగ్ చేసి ఉన్న వైఎస్ఆర్సిపి ప్రచార రథాన్ని గురువారం రాత్రి ధ్వంసం చేసి గుర్తు తెలీని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు అంటించారు. గతంలో వినాయకుడు గుడి ముందర ఉన్న వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరణ దిమ్మలో ఉన్న శిలాఫలకాన్ని, కొత్తపల్లిమిట్ట నుంచి వివిపురం గ్రామానికి వేసి ఉన్న సిసి రోడ్డు ఓపెనింగ్ శిలాఫలకం, కొత్తపల్లి గ్రామం సమీపంలో ఉన్న మహాభారతం గుడి వద్ద గోడలో చిత్తూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంసి విజయానంద రెడ్డి పేరుపై పెట్టిన శిలాఫలకాన్ని కూడా ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న కార్వేటినగరం సిఐ సత్తిబాబు, ఎస్ఆర్ పురం ఎస్సై రాజకుల్లయప్ప, సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. వైసిపి నాయకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలపారు. గ్రామాలలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

(మొదటి పేజీ తరువాయి)

గత పాలనకు భిన్నంగా కొనసాగించాలి

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి

గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు చేయకుండా అరాచకాలను దౌర్జన్యాలను ప్రజా ఉద్యమాలను ఉక్కు పాదంతో అణచివేయడానికి వాటికి భిన్నంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా కొనసాగాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా పాలన కొనసాగించాలని కోరారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవహరించిన దమనకాండకు ప్రజలు చరమగీతం పాడారని, ఏ పాలకులైన ప్రజావ్యతిరేక విధానాల అవలంభిస్తే ఇదే గతి పడుతుందన్నారు. అందుకే ప్రజలు వైసీపీని కోలుకోని విధంగా అతి దారుణంగా ఓడించారని తెలిపారు. నూతనంగా ఏర్పడబోయే ప్రభుత్వానికి ఇచ్చిన హామీలన్నీ కూడా అమలు చేస్తే విధంగా పాలన కొనసాగించాలని, కేంద్రంలో ఉన్న మతోన్మాద ప్రభుత్వం మరోసారి ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ఎంపీలపై ఆధారపడి అధికారంలోకి రాబోతున్నదన్నారు. ఇప్పటికే కేంద్రంలోని ఎన్నికల అయిపోయిన వెంటనే ధరలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపారని, భవిష్యత్తులో కూడా అనేకరకాల భారాలు మోపుతారని అలాంటి భారాలు మోపకుండా రాష్ట్రంలోని ఎంపీలు కట్టడి చేసే విధంగా ఉంటూ ప్రజల అండగా నిలవాలని కోరారు. సిపిఎం నిరంతరం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభించే ప్రభుత్వాలపై సిపిఎం పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు నియోజకవర్గం కషి చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా నడుచుకోవాలని తెలిపారు. లేనిపక్షంలో ప్రజలకు అండగా సిపిఎం నిలబడి పోరాటం చేస్తుందని తెలిపారు. సిపిఎం జిల్లా నాయకులు ఓబుల్ రాజు, గిరిధర్ గుప్తా, భువనేశ్వరి, నాయకులు బాలసుబ్రమణ్యం, మురళి, జ్యోతిరావు, దాము, చిరంజీవమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల మాటున అరాచకాలు : వరప్రసాద్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల మాటున అరాచకాలు చేసి అక్రమంగా అర్జించారని కూటమి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాదరావు ఆరోపించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ తన సొంత సామాజిక వర్గాన్ని మాత్రమే ఆదరిస్తూ మిగిలిన వారిని చిన్నచూపు చూడడం బాదేసిందన్నారు. సిలికా విషయంలో ఇష్టాను సారం వ్యవహరిస్తే సమీప గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని చెప్పినా పట్టించుకోలేదన్నారు. నేరుగా వెళ్లి గ్రామస్తులను అప్రమత్తం చేసే క్రమంలో విజయసాయిరెడ్డి నీకెందుకు అనే ధోరణిలో తనను దూషించారన్నారు. మూడవ దశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేస్తున్నారని దీంతో రానున్న రోజుల్లో భారతదేశం ప్రపంచంలో మూడవ ఆర్థిక శక్తిగా ఎదుగు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థిగా తనకు తిరుపతి పార్లమెంటు పరిధిలోని ప్రజలు ఆరు లక్షలకు పైగా ఓట్లు వేసి ఆదరించడం సంతోషంగా ఉందన్నారు. తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఐదు మున్సిపాల్టీలను అభివృద్ధి చేయడానికి కేంద్రం నుండి నిధులు తీసుకొస్తానన్నారు. ఈ సమావేశంలో చంద్రప్ప, నాగవుణి, పొన్నగంటి భాస్కర్, దాసరి వెంకటేశ్వర్లు, వరప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు పాలాభిషేకం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్రంలో జగన్ పాలనకు ప్రజలు చరమగీతం పాడిన నేపథ్యంలో టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి శుక్రవారం తెలుగు తమ్ముళ్లు పాలాభిషేకంతో శుద్ధి చేశారు. సార్వత్రిక ఎన్నికల సంగ్రామంలో వైసిపి అరాచకాలకు ఎదురొడ్డి నిలిచి కూటమి గెలుపుకు కృషి చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు షేక్ జిలానీ అన్నారు. అలనాటి రామన్న పాలనను తలపించేలా చంద్రబాబు పాలన సాగుతుందని ఆకాంక్షించారు. కార్యాలయంలో డాక్టర్ ఎం.ఉమేష్ రావు, నెమళ్ళూరు బుజ్జి, ఉస్మాన్, చాంద్ బాషా, శివ, భాస్కర్, మణి పాల్గొన్నారు.

హైరిస్క్ గర్భిణీ స్త్రీలను

ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి: డిఎం అండ్‌హెచ్‌ఒ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ.ప్రభావతి దేవి శుక్రవారం జరిగిన జిల్లా ఆశ నోడల్ అధికారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మాత శిశుమరణాల నివారణకే వివిధ రకాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఆశాల ద్వారా ఎలిజిబుల్ కపుల్స్ అప్డేషన్, చంటి బిడ్డలకు ఐరన్ సిరప్ పంపిణీ, ఇంటి వద్ద చంటి బిడ్డల ఆరోగ్య తనిఖీ, ఇంటి వద్ద పిల్లల ఆరోగ్య తనిఖీ, వీటన్నింటిని ఎప్పటికప్పుడు ఆర్‌సిహెచ్ పోర్టల్ అప్డేసన్ ప్రతి ఆశా నోడల్ అధికారి బాధ్యతతో చేయాలి. అలాగే గర్భిణీ స్త్రీలను, హైరిస్క్ గర్భిణీ స్త్రీలను ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ కాన్పుకు వారం ముందే తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో ప్రభుత్వాసుపత్రిలో చేర్పించవలెను. రక్తహీనతతో ఉన్న గర్భిణీ స్త్రీలను తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ 102 ద్వారా దగ్గరలోని పిహెచ్‌సిలకు తరలించి రక్తమార్పిడి, సుక్రోస్ ఇంజక్షన్లు ఇప్పించాలని తద్వారా సాధారణ కాన్పు అవుతుందని సూచించారు. అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ ప్రతి గురువారం ఎలిజిబుల్ అయిన వారికి వేస్తూ పోర్టల్‌లో అప్డేట్ చేయించాలని, అలాగే ప్రతి సూపర్వైజర్ అన్ని కార్యక్రమాల డేటాను ఎప్పటికప్పుడు 100శాతం అప్డేట్ చేసే విధంగా ప్రతిరోజు మానిటర్ చేయాలన్నారు. డాక్టర్ జానకిరావు, జార్జ్, గుణశేఖర్, జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశా నోడల్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్‌ఒ

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రోగ్రాం అధికారులతో నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతి దేవి, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు. ఐడిసిఎఫ్ (ఇంటిగ్రేటెడ్ డయే రియల్ కంట్రోల్ పోర్ట్ నైట్) కార్యక్రమానికి కావాల్సిన ఓఆర్ఎస్, జింక్ టాబ్లెట్స్‌తో యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకోవాలన్నారు. జూలై11న ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా కుటుంబ నియంత్రణ పద్ధతులపై ర్యాలీ ఎస్సే రైటింగ్ కాంపిటీషన్‌లు నిర్వహించాలన్నారు. జూన్ నెల మలేరియా నివారణ మాసోత్సవ సందర్భంగా లార్వా ల నిర్మూలన, క్రిమినాసణలను స్ప్రే చేయుట, దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వర్షాకాలం దశ్య సీజనల్ వ్యాధులైన డయేరియా, డీసెంట్రీ, టైఫాయిడ్, కామెర్లు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకట ప్రసాద్, డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ అనిల్, డాక్టర్ జానకిరావు, డాక్టర్ జయసింహ, శ్రీనివాసులు, జార్జ్, జయరాముడు, రాం మోహన్, మంజునాథ్ పాల్గొన్నారు.

తారు రోడ్డుపై తటాకం

చెరువు కాదు.. రహదారే..?



వాహన చోదకులకు ఇబ్బందికరంగా మారిన వర్షపు నీరు

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమలలోని నంజంపేట మార్గంలో నూతన సచివాలయానికి సమీపంలోని ప్రధాన రహదారిపై మోకాలిలోతు గుంతలు ఏర్పడడంతో గురువారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి గుంతలు నిండి చెరువులను తలపిస్తూ వాహన చోదకులకు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఏడాదికాలంగా రోడ్డు భవనాల శాఖ వారు సోమల నుండి నంజంపేట వరకు ప్రధాన రహదారి మార్గాన్ని మరమ్మతులు చేయకపోవడంతో ఎక్కడ చూసినా గోతులు ఏర్పడి వాహన చోదకులకు ఇబ్బందికరంగా మారింది. ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు గహ నిర్మాణాల వ్యర్థాలను ట్రాక్టర్లలో తీసుకువచ్చి పోయడం కొద్దిరోజులకు మట్టి మొత్తం కొట్టుకుపోవడంతో మళ్లీ గుంతలు ఏర్పడి బురదనీటితో తటాకాన్ని (నీటికుంట) తలపిస్తోంది. పంచాయతీ వారైనా తాత్కాలిక మరమ్మతులు చేసి వాహన చోదకులకు పాదాచారులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

సంయమనం పాటించండి

డీఎస్పీ ఉమామహేశ్వరరెడ్డి

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెల్లడై ముగిసిన నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఎలాంటి కవ్వింపు చర్యలకు దిగకుండా సంయమనం పాటించాలని శ్రీకాళహస్తి డీఎస్పీ ఉమామహేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో తమను ఎవరో అణచి వేసారనే భావనతో, ఇప్పుడు ప్రతీకార చర్యలకు పాల్పడవద్దన్నారు. ఇతర ప్రాంతాల వారిని చూసి ఆ సాంప్రదాయాలను ఇక్కడకు తెచ్చి వర్గాల మధ్య చిచ్చు రేపొద్దని సూచించారు. ప్రతి సమస్యకూ పరిష్కార మార్గాలు ఉంటాయనీ, చట్టపరిధిలో ఉన్న పరిష్కార మార్గాలను అనుసరించాలే తప్పా చట్టాన్నే తమ చేతుల్లోకి తీసుకోవాలన్న భావనను మానుకోవాలని హితవు పలికారు. ప్రశాంతంగా ఉన్న శ్రీకాళహస్తి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో మాటల ద్వారా, చేతల ద్వారా అలజడి సృష్టిస్తే అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

17 నుంచి ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 17 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు టిటిడి చీఫ్ పిఆర్ఓ డాక్టర్ టి.రవి ఒక ప్రకటనలో తెలిపారు. 11వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 16వ తేదీ సాయంత్రం అంకురార్పణ నిర్వహిస్తారు. 17న ధ్వజారోహణం, పెద్దశేష వాహనం, 18న చిన్నశేష వాహనం, హంస వాహనం, 19న సింహ వాహనం, ముత్యపుపందిరి వాహనం, 20 న కల్పవక్ష వాహనం, కల్యాణోత్సవం, సర్వభూపాల వాహనం, 21 న మోహినీ అవతారం, గరుడ వాహనం, 22న హనుమంత వాహనం, గజ వాహనం, 23న సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం, 24న రథోత్సవం, అశ్వవాహనం, 25న చక్రస్నానం, ధ్వజావరోహణం. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రెవెన్యూ కార్యాలయంలో ఖాళీగా కుర్చీలు



ప్రజాశక్తి- గుడుపల్లి: మండలం రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10.32 గంటలు అయినా... ఏ ఒక్క అధికారి రాకపోవడంతో మండల రెవెన్యూ కార్యాలయం ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చింది... అయితే అప్పటికే మండల పరిధిలోని సుదూర ప్రాంతాల నుండి రైతులు వచ్చి ఎదురు చూస్తున్నా కూడా పని చేయాల్సిన రెవెన్యూ సిబ్బంది మాత్రం విధులకు హాజరు కాకపోవడం ఎంత నిర్లక్ష్యమని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తరువాత మండల రెవెన్యూ సర్వేర్, ఒకే ఒక్క వీఆర్వో తప్ప అప్పటికి ఎవరు రాకపోవడం గమనార్హం.. గతంలో ఎలా జరిగిన ఇకనైనా అధికారులు తీరు మార్చుకుని సమయపాలన పాటిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి పుష్పయాగం

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటి నగరం శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వారి ఆలయంలో శుక్రవారం పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మధ్యాహ్నం 1.30 గంటల నుండి ఆలయంలో అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది. తులసి, చామంతి, గన్నేరు, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, రోజా, తామర, కలువ, మొగలిరేకులతో స్వామి, అమ్మవార్లకు యాగం నిర్వహించారు.

ఉపాధి పనుల తనిఖీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో వీఎస్‌పురం పంచాయతీలో ఉపాధి హామీ పనులను పీడీ శ్రీనివాస ప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారం రోజులుగా సాగుతున్న ఉపాధి పనుల వివరాలు ఏపీవో భానుప్రియను అడిగి తెలుసుకున్నారు. 'రోజువారి కూలి ఎంత గిట్టుబాటు అవుతుంది? ఫీల్డ్ అసిస్టెంట్లు అందుబాటులో ఉండి అన్ని వసతులు కల్పిస్తున్నారా? లేదా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని పంచాయతీల్లో తగిన వసతులు కల్పించడంలేదని ఫీల్డ్ అసిస్టెంట్లు తమను మనుషులుగా చూడలేదని ఉపాధి కూలీలు ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో త్రివిక్రమరావు మాట్లాడుతూ మండలంలో ఏ పంచాయతీలో అయినా ఉపాధి హామీలు ఎలాంటి అవకతవకలు జరిగినా తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే చర్య తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు, ఎస్ఆర్పీలు, డిఆర్పీఎస్‌లు, సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉదయం డాక్టర్ దివాకర్ మాధవి లత ఆధ్వర్యంలో 82 మంది గర్భిణులకు ప్రధానమంత్రి సురక్ష మాతృత అభియాన్‌లో భాగంగా వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు.గర్భిణులకు మూత్ర, రక్త, గర్భ పరీక్షలు నిర్వహించి మల్టీ విటమిన్స్ మాత్రలు అందించారు. మొదటి కాన్పు వారికి బ్యాంకు అకౌంటు, ఆధార్ కార్డు, మొబైల్ నెంబరు వివరాలు తీసుకున్నారు. తగిన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దివాకర్, ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపరువైజర్ వెంకటేశ్వర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

10 నుండి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూన్ 10వ తేదీ నుండి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించినట్లు ఆ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ మొహిద్దీన్ బాష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాస్ అయిన విద్యార్థులు బిఏ, బికాం, బిఎస్‌సి, అడ్మిషన్ల కోసం ఈ నెల 10వ తేదీ నుంచి కళాశాలలో సంప్రదించవచ్చని తెలిపారు.



టిడిపి నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

టిడిపి నాయకులకు సన్మానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గాలి భానుప్రకాష్ ఎమ్మెల్యేగా గెలుపొందేందుకు కృషి చేసిన పుత్తూరు పట్టణ టిడిపి కార్యాలయంలో పుత్తూరు పట్టణ టిడిపి అధ్యక్షులు జి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్‌ధనపాల్‌ను పుత్తూరు టిడిపి నాయకులు కలిసి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చెంచయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గుడూరు పట్టణంలోని గమళ్ల పాలెం ఓం శ్రీ సాయి రాం వృద్ధాశ్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి, హోమ్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం బుచ్చినాయుడు కండ్రిగ సబ్ స్టేషన్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్లు, మరమ్మతులు, విద్యుత్ పున: వ్యవస్థీకరణలో భాగంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ పుణ్యకోటి శుక్రవారం తెలిపారు. మండలంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్న కారణంగా ప్రజలు సహకరించాలని కోరారు. గత మాసంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో విద్యుత్ సరఫరా నిలిపివేయడం కుదరలేని కారణంగా ప్రస్తుతం ఎండ తీవ్రత తగ్గడంతో అందులో రెండవ శనివారం కావడంతో ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు చేసేందుకు విద్యుత్ 6 గంటల సమయం నిలిపి వేస్తామని విద్యుత్ శాఖ అధికారి పుణ్యకోటి తెలిపారు. మండల ప్రజలు సహకరిం చాలని ఆయన కోరారు.

సత్యవేడు: సత్యవేడు, దాసుకుప్పం సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలకు శనివారం విద్యుత్ సరఫరా ఉండ దని స్థానిక విద్యుత్ అధికారులు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. సబ్‌స్టేషన్ మరమ్మతు పనులు, విద్యుత్ తీగల వద్ద చెట్లు తొలగింపు వంటి పనులు కారణంగా విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగ దారులు దీన్ని గమనించి సహ కరించాలని కోరారు.

రేణిగుంట: ఏపీఎస్పీడీసీఎల్ సబ్ డివిజన్ పరిధిలోగల తూకివాకం, కరకంబాడి, ఎల్లమండ్యం, గాజుల మండలం, కుర్ర కాలువ ,రేణిగుంట పట్టణంలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని దీనికి ప్రజలు సహకరించాలని విద్యుత్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గూడూరు నియోజక వర్గ అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు నియోజకవర్గ ప్రజలు 20 వేలకు పైగా మెజార్టీతో తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు వారికి రుణపడి ఉంటానని, నియోజక వర్గ సమస్యలు పరిష్కరిస్తామని, పార్టీ గెలుపునకు కృషి చేసిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తమపై ఎంతో నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపించారని వారి రుణం తీర్చుకోలేనిదన్నారు. ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడమని, టిడిపి కార్యకర్తలు జోలికి వస్తే వదల బోమన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చోటు చేసుకున్న అవినీతిని వెలికి తీస్తామని అధికారులు న్యాయబద్ధంగా విధులు నిర్వహించాలని సూచించారు. మున్సిపాల్టీ నియో జక వర్గంలోని మండలాల్లో సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలిపారు. వైసిపి స్వార్థపరులైన నాయ కులు



మాట్లాడుతున్న గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

టిడిపి లోకి వస్తే తిరస్క రిస్తామని పేర్కొన్నారు. తన విజయానికి కృషి చేసిన టిడిపి, బిజెపి, జనసేన నాయకులు , కార్యకర్త లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు శీలం కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, లీలావతి, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, బిల్లు చెంచు రామయ్య, శివకుమార్, వెంకటేశ్వర రెడ్డి, అల్లూరు కరుణా కర్ రెడ్డి, పీట్టి నాగరాజు, మట్టం శ్రావణి పాల్గొన్నారు.

ఫార్మసీ ఉద్యోగాలకు ఎనిమిది మంది ఎంపిక

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జెకెసి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన క్యాంపస్ ఉద్యోగాలలో ఎనిమిది మంది ఎంపిక అయినట్లు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ మొహిద్దీన్ బాష తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపోలో ఫార్మసీ కంపెనీ నిర్వహించిన ఈ ఇంటర్వ్యూ లలో కస్టమర్ ట్రైనింగ్ ఉద్యోగాలకు తృతీయ సంవత్సరం పూర్తయిన విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. వారికి నెల జీతం 15 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో కంపెనీ ప్రతినిధి వాసు, జెకె సమన్వయకర్త డాక్టర్ రమేష్ కుమార్, పి ఆర్‌ఓ డాక్టర్ ఈశ్వర్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ సహకారంతో తిరుపతి వాసవి ఐ కేర్ మెడికల్ క్యాంప్‌ను పట్టణంలోని స్థానిక , చిన్నబ్బ నాయుడు కండ్రిగలో శుక్రవారం డాక్టర్ రవిరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. 250 రోగులను పరీక్షించి మందులు అందించారు. వాసన్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ బాలకృష్ణ, వీఆర్‌ఓ వెంకటేష్ ,టెక్నీషియన్ కృష్ణ ,ఆపిల్ డెంటల్ కేర్ హాస్పిటల్, డాక్టర్ ప్రియాంక, పిఆర్‌ఓ.చంద్ర, హియర్ జాబ్, టెక్నీషియన్ గణేష్ వచ్చిన రోగులను పరీక్షించి మందులు అందిం చారు. కంటి ఆపరేషన్ కోసం 35మందిని ఎంపిక చేశారు. వాసవి ఐ కేర్ హాస్పిట ల్, ఆపిల్ ఇంటర్నేషనల్ డెంట ల్ కేర్ హాస్పిటల్ ,హియర్ జాప్ హాస్పిటల్, తిరుపతి డాక్టర్స్, సిబ్బంది, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షు లు, కోనేటి రవిరాజు, అధ్యక్షులు బి బాబు నాయుడు, కార్యదర్శి హెచ్ రామ్మోహన్ వర్మ, కోశాధికారి ఇ లోకనాథ నాయుడు, వైస్ ప్రసిడెంట్, ఇ రమేష్ నాయుడు, జాయింట్ సెక్రటరీ రమేష్ రాజు, ఎలెక్ట్ డిస్టిక్ గవర్నర్, ఆర్ మాధవ నాయుడు, వాకర్స్ అసోసియేషన్, పుత్తూరు కార్యదర్శి ఎస్ మునికృష్ణ పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న కంటి వైద్య నిపుణులు

ద్విచక్ర వాహనంను ఢీకొన్న కారు

వృద్ధుడికి గాయాలు

ప్రజాశక్తి - చిత్తూరు డెస్క్: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని వృద్ధుడికి గాయాలైన సంఘటన బంగారుపాళెం మండలంలోని కట్టప్ప గారి పల్లి వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మహాసముద్రం గ్రామానికి చెందిన రాజేంద్ర (60) ద్విచక్ర వాహనంలో బంగారపాళెం వెళుతుండగా వెనక చిత్తూరు నుండి నంగిలికి వెళుతున్న కారు కట్టప్ప గారి పల్లి వద్ద ఢీకొంది. ఈ సంఘటనలో వృద్ధుడికి తీవ్రగాయాలు కాగా బంగారుపాలెం ప్రభుత్వ ఆస్పత్రికి ఆ వ్యక్తిని తరలించారు. మెరుగైన చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులను ప్రశ్నించగా ప్రమాద సమాచారం తమకు అందలేదని తెలిపారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు..

వైసిపి నేత మస్తాన్‌పై పోలీసులకు టిడిపి ఫిర్యాదు

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరిలో సోషియల్ మీడియాలో రెచ్చగొట్టి హింసాత్మక ఘటనలను ప్రేరేపించే పార్టీలకు అతీతంగా చర్యలు తీసుకోవాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి టిడిపి మహిళా నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైసీపీ నాయకుడు మస్తాన్ టిడిపిపై, తనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషియల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోను చూసి సుధా రెడ్డి శుక్రవారం చంద్రగిరి పోలీస్ స్టేషన్లో ఇన్‌ఛార్జి డిఎస్పి రవికుమార్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుధా రెడ్డి మాట్లాడుతూ గంజాయిని పెంచి పోషించే తత్వం టిడిపిది కాదని, వీధిలో గొడవల్ని పార్టీపై రుద్దడం మంచి పద్ధతి కాదన్నారు. దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు వంటి ఘటనలకు పాల్పడడం టిడిపి లక్షణం కాదన్నారు. క్రమశిక్షణకు మారుపేరు తమ పార్టీ అన్నారు. సంబంధం లేని అంశాలను పార్టీకి అంటగట్టాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. పార్టీకి నష్టం కలిగే విధంగా సోషియల్ మీడియాలో ఎలాంటి పోస్ట్ లు పెట్టినా చట్టం తన పని తాను చేసుకుపోతుందని పేర్కొన్నారు. సుధా రెడ్డి ఫిర్యాదుతో పోలీసులు వైసిపి నాయకుడు మస్తాన్ ను పిలిపించి విచారించారు. తాను పొరపాటుగా సుధా రెడ్డి పైన లేనిపోని విధంగా నిందలు వేసి వీడియోలు విడుదల చేశానని, తాను చేసిన పనికి ఆమెను క్షమాపణ కోరుతున్నామన్నారు. తాను ఆవేశంలో ఆలోచించకుండా ఆమెపై మాట్లాడినట్లు, ఇందుకు తమను క్షమించాలన్నారు. ఇక మీదట ఇలాంటి తప్పుడు విషయాలకు తాను పాల్పడనని చెప్పారు. తనను మన్నించాలని కోరడంతో మస్తాన్ ను పంపివేశారు.

నా భర్త నాని గెలుపుతో బాధ్యత పెరిగింది..

- మహిళా సమస్యల పరిష్కారానికి కృషి
- ఎమ్మెల్యే నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి నియోజకవర్గ ఓటర్లు అధిక మెజార్టీతో తన భర్త పులివర్తి నానిని గెలిపించారని ఆ గెలుపు మరింత బాధ్యతను పెంచిందని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శుక్రవారం భీమవరం నుంచి శ్రీ మూలస్థాన ఎల్లమ్మకు గ్రామ పొంగళ్లు ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక మహిళలతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పులివర్తి సుధారెడ్డి మీడియాతో మాట్లాడుతూ గెలుపు కోసం ఎన్నో మొక్కులు మొక్కానని చంద్రగిరితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి భారీ విజయాన్ని సాధించిందని ఈ సందర్భంగా మొక్కులు చెల్లించుకుంటున్నాని తెలిపారు. ప్రపంచ వ్యాప్తం గా వివిధ దేశాలలో ఉంటున్న చంద్రగిరి నియోజక వర్గ ప్రజలు ఊరికి, రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని భావించి, వ్యయ ప్రయాసలతో వచ్చి పులివర్తి నానిపై నమ్మకంతో ఓటు వేశారన్నారు. భవిష్యత్తులో ప్రజల నమ్మకాన్ని నెరవేరుస్తామని, గౌరవం కాపాడు కుంటామని, ఓటు కోసం ప్రజల్లో తిరిగిన విధంగా ప్రమాణ స్వీకారం తర్వాత కూడా ఇలాగే పర్యటిస్తామని, ఎమ్మెల్యే భార్యగా, టిడిపి నేతగా కాకుండా మహిళగా మహిళలందరికి తోడుగా ఉంటానని, పార్టీలకు అతీతంగా మహిళలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని పులివర్తి సుధారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపతి రాయల్, దేవీలాల్ రాయల్, చంగల్ రాయల్ ఆచారి, వేణు రాయల్, బొమ్మల కిషోర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఏ రంగంపేట గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలుపుతున్న సుధారెడ్డి

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
శనివారం 8 జూన్ 2024







విజయ పథంలో విజయం విద్యాసంస్థలు





విజయం డిగ్రీ కళాశాల

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : చిత్తూరు వంటి వెనుకబడిన ప్రాంతం నుంచి పోటీ పరీక్షల్లో సత్తా చాలా కష్టం అనే భావన ఉండేది. దాన్ని పోగొట్టే సంకల్ప సిద్ధితో సాధ్యమని నిరూపించిన సంస్థ విజయం కాంపిటీటివ్ సర్కిల్ 2000లో కేవలం 9మంది ఉద్యోగస్తులతో ఇది ప్రారంభమైంది. అక్కడే శిక్షణ పొందిన వారు వందల సంఖ్యలో బ్యాంకు, టీచర్, పోలీసు, ఉద్యోగాలను సాధించడంతో ఈ విద్యాసంస్థ తక్కువ సమయంలోనే అత్యంత ప్రాముఖ్యతని సంతరించుకొంది. మరిన్ని కార్యక్రమాలు మొదలుపెట్టడానికి రెట్టింపు ఉత్సాహాన్ని ఇచ్చింది.

కేవలం డిగ్రీ పట్టా చేతిలో పెట్టి ప్రపంచ పోటీని ఎదుర్కొమనడం అవివేకమని నమ్మారు.

విజయం పీజీ కళాశాల 2008లో ఎంఎస్‌సి, ఎం.కామ్ గ్రూపులతో ప్రారంభించారు. ఇక్కడ పాఠ్యాంశాల బోధనతో పాటు నైపుణ్యాభివద్ధి, శిక్షణను తప్పనిసరి చేశారు. పోటీ పరీక్షలకు పనికొచ్చే అర్థమెటిక్, రీజనింగ్, ఇంగ్లీషు జనరల్ అవేర్నెస్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు.


2009లో ప్రారంభమైన విజయం జూనియర్ కళాశాలలో కేవలం పట్టణ విద్యార్థులే కాకుండా డాక్టర్ ఎం.తేజోమూర్తి గ్రహించారు. అందుకే డిగ్రీతో పాటు నైపుణ్య శిక్షణను అందించే కొత్త వ్యవస్థను సష్టించవచ్చన ఆలోచనతో 2003లో విజయం డిగ్రీ కళాశాలను కేవలం 90 మంది విద్యార్థులతో ప్రారంభించారు. కేవలం మూడేళ్లలోనే 500 మందికి చేరడం విశేషం. అప్పటికే గట్టి పునాది వేసుకున్న ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల నడుమ దూరదష్టి దఢ సంకల్పంతో ప్రారంభించిన విజయం విద్యాసంస్థకు మూడేళ్లలోనే అనుకున్న ఫలితాలు వచ్చాయి. కేవలం మార్పులే కాకుండా వ్యక్తిత్వ వికాసం సమాజంపై అవగాహన కల్పించడమే అద్భుత విద్యావిధానమని ఆయన

గ్రామీణ విద్యార్థులకు సైతం విజయం తెచ్చిపెట్టే సంస్థగా మారింది. కళాశాల ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి ఏడాది కనీసం రెండు కాంబినేషన్లలో ఇక్కడి విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకులు తెచ్చుకోవడం ఇక్కడి విద్యావిధానానికి నిదర్శనం. ఐఐటి, ఎంసెట్ వంటి ప్రవేశ పరీక్షలకు ఒత్తిడిలేని శిక్షణ ఇవ్వడంతో జాతీయస్థాయి ర్యాంకులు సాధ్యమయ్యాయి. ఈ కళాశాల జిల్లాకే తలమానికంగా మారింది.



విజయం ద స్కూల్

2011లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రాథమికస్థాయి నుంచి నైపుణ్యంతో పాటు విలువలతో కూడిన విద్యను అందరికీ అందించడమే ధ్యేయంగా విజయం విద్యాసంస్థల్లో మరొక మైలురాయిగా స్థాపించబడిన సంస్థ **విజయం ద స్కూల్.** నాటి నుంచి నేటి వరకు పదవ తరగతి ఫలితాల్లోనైనా పోటీ పరీక్షల్లోనైనా మేటి విద్యాసంస్థగా అతితక్కువ సమయంలో రాష్ట్రస్థాయి గుర్తింపు సాధించడం ఇక్కడి విద్యార్థులకు అందిస్తున్న విద్యావిధానమే నిదర్శనం.



విజయం జూనియర్ కళాశాల

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రపంచపోటీని ఎదుర్కొని స్వయం ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఉన్నత ఆశయంతో 2020లో విజయం బిజినెస్ స్కూల్ ప్రారంభించారు. 2020లో మరో నూతన ఒరవడిగా విజయం సిబిఎస్సి స్కూల్‌ను ప్రారంభించడం జరిగింది. నూతన విద్యావిధానం (ఎన్ఈపి) అనుసరించి అత్యాధునిక సాంకేతిక బోధన వసతులతో విశాలమైన క్రీడాప్రాంగణంలో స్థాపించబడిన విజయం సీబీఎస్సీ స్కూల్. చిత్తూరు పరిసర గ్రామ ప్రాంతాల విద్యార్థులకు సైతం ఐఐటి. నీట్ వంటి విదేశీ కార్యక్రమాలను పరిచయం చేయాలనే తలంపుతో 2022- 23 విద్యా సంవత్సరంలో మై క్లాస్ రూమ్ నానో వారి సహకారంతో ఫ్యాన్ ఇండియా ఫ్యాకల్టీ వారిచే డాక్టర్ విట్ కార్యక్రమాన్ని స్థాపించారు. అత్యుత్తమ బోధనా సౌకర్యాలతో అందరికీ అందుబాటు ఫీజులతో సుదీర్ఘ ప్రాంతాల పయనానికి స్వస్తి పలకాలనే ఆశయంతో స్థాపించి రానున్న రోజుల్లో ఐఐటి, నీట్ ర్యాంకర్లుగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నదే అధినేత ఆలోచన ఆశయం. ఈ ప్రయాణంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం విద్యార్థుల పఠనాశక్తి తోడ్పాటుగా 2024- 25 సంవత్సరం నుంచి విజయం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విట్ స్థాపించడం విజయం ప్రయాణంలో మరో కలికితురాయి కానున్నది.



విజయం సీబిఎస్సీ స్కూల్

విజయం విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎం తేజోమూర్తి

విద్య కోసం చెన్నై, బెంగళూరు వంటి మహానగరాల వైపు మొగ్గు చూపుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు అనుగుణంగా తమ విద్యాసంస్థలు ఆర్థిక వనరులను అంచనా వేసి అందరికీ అందుబాటు ఫీజులతో కేజీ నుంచి పీజీ వరకు విలువలతో కూడిన విశిష్ట ఆలోచనతో సమాజం పట్ల బాధ్యతను ప్రేరేపించే విధంగా విద్యను అందించడం మా ప్రత్యేకత. గ్రామీణ స్థాయి విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో పోటీ పడుతూ ప్రథమ స్థానంలో నిలబెట్టడానికి సంస్థ అధ్యాపక బందం ఈ విజయానికి కారణం. సాధారణ విద్యార్థికి సైతం అద్భుత అవకాశాలు అందించి విద్యాసంస్థలను పరిసర ప్రాంతాల వారు ఆదరించడం కూడా మాకు బలం చేకూర్చింది.

విజయం విద్యాసంస్థలు ఉన్నత ప్రమాణాలకు మార్గదర్శి అధినేత డాక్టర్ తేజమూర్తి, ఆయన సతీమణి డాక్టర్ సైలజ మూర్తి నేతత్వంలో విజయం విద్యార్థులు విజయం పరంపరలు దినదినాభివద్ధి చెందుతూ విద్యారంగంలో తలమాలికమవుతుంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదురుచుకొని డిగ్రీ విద్యార్థులకు అవసరమైన శిక్షణ నైపుణ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక బహుళ జాతి విదేశీసంస్థల్లో ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నదే దీనికి తార్కాణం. ప్రతి సంవత్సరం దేశవిదేశాల్లో ఉద్యోగాలు పొందుతున్న వందలాది మంది విజయం విద్యార్థులే విజయంలో చేరిన ప్రతి విద్యార్థిని విజయతీరాలకు చేర్చడమే విజయం ప్రధాన లక్ష్యం. విజయం ఒక విజయ చిహ్నం- విజయం విజయానికి చిరునామా.

నాణ్యమైన విద్యకు కేరాఫ్ వికాస్ అకాడమి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

నాణ్యమైన అతితక్కువ ఫీజులతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో చిత్తూరు పట్టణంలోని పేద, మధ్య తరగతి విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ వికాస్ అకాడమి..

చిత్తూరు నగరంలోని గంగనపల్లి క్రాస్‌లో సుదీర్ఘకాలం విద్యార్థులకు చక్కటి విద్యాబుద్ధులు నేర్పిన విద్యాసంస్థ వికాస్ అకాడమీ..2024 విద్యాసంవత్సరం నుంచి రామ్‌నగర్ కాలనీ శ్రీకృష్ణ దేవరాయల స్టేట్ ఆర్కాడ్ బిల్లింగ్ వెనుక ఉన్న నూతన భవనంలోకి మార్చబడింది. వికాస్ అకాడమీ కరస్పాండెంట్ అబ్బాస్ నేతృత్వంలో చక్కటి క్రీడామైదానం, అధునాతన తరగతి గదులతో నగర ప్రజలకు అందుబాటులోని తక్కువ ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకుంటోంది. ఈ విద్యాసంస్థలో అన్ని సబ్జెక్టుల్లో 15 సంవత్సరాల పైబడిన అనుభవం కలిగిలి ఉపాధ్యాయులచే ఉత్తమ బోధన చేస్తున్నట్లు తెలిపారు. అలాగే 15 సంవత్సరాలుగా చిత్తూరు నగరంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఫీజులతో నడుస్తున్న వికాస్ అకాడమి 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతోంది. ద్యానం, యోగా, వ్యక్తిత్వ వికాసంతో కూడిన విద్య ప్రత్యేకత.

అత్యాధునిక ప్రమాణాలతో పోటీపరీక్షలను ధీటుగా ఎదుర్కొనేందకు విద్యార్థలకు మేథోశక్తి పెంపొందిస్తోంది. 2024 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షాఫలితాల్లో 550 మార్కులు 5మంది విద్యార్థులు, 500 మార్కులకు పైగా 10 మంది విద్యార్థులు, 360 మార్కులకు పైగా 15 మంది విద్యార్థులు సాధించారు. తమ పాఠశాల్లో చదివిన విద్యార్థిని తబుస్మా 573, నిఖిల్ 564, పల్లివి 558, శక్తి శరణ్య 558, పూర్ణవిజ్ఞణ్ 558, మోషిన్ 541, దయనేష్ 537, జువీర్ 530, కుష్మియ 528, షేక్ మహ్మద్ ఆదిల్ 515, పౌజియా 494, అశ్వని 490, ప్రేమ్‌చంద్ యాదవ్ 480, ముజిమల్ 446, మహ్మద్ ఇద్రీష్ 366 మార్కులు సాధించారు.





వికాస్ అకాడమి విద్యాసంస్థ మార్చబడ్డ నూతన భవనం



వివిధ పోటీలలో గెలుపొంది బహుమతులు పొందిన విద్యార్థులు

గ్రంథాలయ ఉచిత వేసవి శిక్షణ ముగింపు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : శాఖా గ్రంథాలయం విద్యార్థులకు ఏర్పాటు చేసిన వేసవి ఉచిత శిక్షణ పుత్తూరు గ్రంథాలయ శాఖ అధికారి మీనా కుమారి ఆధ్వర్యంలో ముగింపు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మీనా కుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వం గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, పెయింటింగు, వ్యాసరచన, పుస్తక పఠనం, డ్రాయింగ్ వంటి వివిధ రకాల శిక్షణ ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు శిక్షణ అందించారు. అందులో ఉత్తీర్ణులైన వారికి ప్రశంస పత్రాలు, వివిధ రకాల బహుమతులు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పెద్దలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సంయమనం పాటించండి: డిఎస్‌పి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతర పరిణామాలలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో వర్గాల మధ్య విభేదాలు, హింసాత్మక ఘటనలు జరిగిన విషయం సామాజిక మాధ్యమాలలోనూ, ఎలక్ట్రానిక్ మీడియాలో, పత్రికలలోనూ అందరూ చూస్తున్నామని ఈ నేపథ్యంలో అందరూ సంయమనం పాటించాలని శ్రీకాళహస్తి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అందరూ సంయమనం పాటించా లని, అనవసరంగా ఆవేశాలు, భావోద్వేగాలతో హింస చెలరేగే విధంగా ప్రవర్తించవద్దని సూచించారు. గతంలో తమను ఎవరో అణచి వేశారనే భావనతో, ఇప్పుడు ప్రతీకార చర్యలకు పాల్పడవద్దని, ఎక్కడి వారినో, వేరే ప్రాంతం వారినో చూసి మన ప్రాంతంలో లేని కొత్త అనాగరిక చర్యలను, కొత్త పోకడలను తెచ్చి అనవసరంగా వర్గాలను మధ్య చిచ్చు పెట్టొద్దని సూచించారు. శాంతియుత వాతావరణానికి భంగం కలిగించ వద్దని, ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉంటాయని, చట్టపరిధిలో పరిష్కార మార్గాలను అనుసరించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎప్పటి లాగే జిల్లా ప్రజలు అందరూ పోలీసులకు సహకరించాలని డిఎస్‌పి తెలిపారు.

ఇరు గ్రూపుల ఘర్షణ

-ఎండిసిసిబి మాజీ ఛైర్మన్ అరెస్ట్



ఘర్షణ పడుతున్న వారిని అడ్డుకుంటున్న పోలీసులు

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: అటు టిడిపి, ఇటు వైసిపి నాయకుల మధ్య జరిగిన ఘర్షణలో పోలీసులు ఎండిసిసిబి మాజీ ఛైర్మన్‌ను అరెస్టు చేశారు. ఈ ఘటన శుక్రవారం మండలంలో చోటుచేసుకుంది. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని చిల్లకూరు గ్రామంలో గత కొన్ని నెలలగా వైసిపిలో ఇరు గ్రూపుల మధ్య రాజకీయ ఆధిపత్యం కోసం గ్రూపుల పోరు కొనసాగుతున్న నేపథ్యంలో ఓ గ్రూపునకు చెందిన వారు రాకేష్ రెడ్డి తన అనుచరులతో టిడిపిలో చేరారు. టిడిపి గెలుపు అనంతరం గురువారం రాత్రి బాణసంచా కాల్చుకుని సంబరాలు చేసుకుంటున్న సమయంలో వైసిపి వర్గీయులు బాణసంచా వల్ల చిన్న పిల్లలకు, గడ్డివామిలకు ఇబ్బంది అని వారిని వ్యతిరేకిస్తూ వాదనలకు దిగారు. దీంతో ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ తీవ్రమైంది. అనంతరం ఇరు గ్రూపుల మధ్య రాళ్లు విసురుకుని ఆయుధాలతో తలపడడంతో రాకేష్ రెడ్డి అతని తండ్రి విజయ్ సేనా రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో స్థానిక పోలీస్ వారు అక్కడికి చేరుకొని 108 సాయంతో నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స అనంతరం నెల్లూరుకు తరలించినట్లు సమాచారం. దాడికి గురైన వారు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఎండిసిసిబి మాజీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తన అనుచరులు ఆల చంద్ర, శ్రీనివాసులు, మనీ నాగార్జున, చెంచయ్య, వంశీకృష్ణ, మురళి, పుట్టయ్య, సునీల్, పది మందిపై 307 సెక్షన్ కేసు నమోదు చేసినట్లు, రాకేష్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రూరల్ సీఐ జగన్మోహన్ రావు, అర్బన్ సీఐ శ్రీనివాసులు రెడ్డి అల్లర్లను అదుపు చేసి శాంతి భద్రతలను నెలకొల్పినట్లు తెలిపారు. రిమాండుకు ముందు ఎండిసిసిబి మాజీ ఛైర్మన్ సత్యనారాయణ రెడ్డి విలేకరులకు వివరణ ఇస్తూ కక్షపూరిత చర్యతో కావాలని తనను ఈ గొడవలో నిందితుడిని చేశారని తనకు ఎలాంటి ప్రమేయం లేదని పోలీసులపై ఆయన ఆరోపించారు.

తాగునీటి కలుషితంపై స్పందన

- వైద్యశిబిరం ఏర్పాటు
- తక్షణ పారిశుద్ధ్య చర్యలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాల్టీ పరిధిలో నందిమంగళం గ్రామంలో కొంత మంది కలుషిత నీటి వల్ల వాంతులు, విరోచనాలతో ఆస్పత్రి పాలయ్యారని సిపిఎం నగరి నియోజకవర్గ అధ్యక్షులు ఆర్ వెంకటేష్, నాయకులు కలిసి మున్సిపల్ అధికారులకు గురువారం ఫిర్యాదు చేశారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ తమ సిబ్బందిని. శుక్రవారం నందిమంగళం గ్రామానికి పారిశుధ్యం సిబ్బంది, వైద్య అధికారులు, సిబ్బంది



తాగునీటి కలుషిత ప్రాంతంలో ప్రజలకు సలహాలు, సూచనలు ఇస్తున్న వైద్య సిబ్బంది



బాధిత గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వైద్య సిబ్బంది

వెళ్లారు. నీటి కలుషితం బారిన పడిన వారికి వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యం అందించారు. పక్క గ్రామాల్లోనూ తాగునీటి కలు షితం లేకుండా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసు కుం టామని తెలిపారు. ఇకపై ఇలాంటివి జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని కమిషనర్ గ్రామస్తులకు తెలి పారు. తగిన చర్యలు తీసుకోవాలని పారిశుధ్య కార్మికులను ఆదేశించారు.

కూటమి లోకి రండి ..

కార్పొరేటర్లకు కూటమి నేతల పిలుపు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో భూమనకు బానిసగా వుండడం వదిలి కూటమి లోకి రావాలని ఇటీవల కూటమి పార్టీలో చేరిన కార్పొరేటర్లు అన్నా అనిత యాదవ్, టిడిపి కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ పిలుపు నిచ్చారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాస్తవంగా తిరుపతిలో అభివృద్ధి చేస్తే కూటమి అభ్యర్థి ఆరని శ్రీనివాసులుకు 62 వేలకుపైగా ఓట్లు వచ్చి ఉండేవి కావని, కొంత మంది కార్పొరేటర్లు మాత్రం కోట్లకు పడగలెత్తారని, నాసిరకం పనులు చేసి డబ్బులు దండుకున్నారన్నారు. ఎమ్మెల్యేగా అధిక మెజారిటీతో గెలిచిన ఆరని శ్రీనివాసులు అభివృద్ధి చేయడానికి ఎంతవరకైనా పోరాడుతామన్నారు. మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఎన్నికల ప్రచారం ముగిసే రోజు ఒక్క అంకణం కబ్జా చేసి ఉన్నా ఓటు వేయొద్దని చెప్పడంతో ప్రజలు ఆ మాటను స్వీకరించి ఆరనికి పట్టం కట్టారని కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్ వ్యాఖ్యానించారు. రాబోవు రోజుల్లో మొక్క లు నాటి తిరుపతిలో పచ్చదనం పెంపుకు కృషి చేస్తామన్నారు. ఆరని శివ మాట్లాడుతూ 62 రోజుల కాలం పాటు ఎన్నికల ప్రచారం,



మాట్లాడుతున్న కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ

పోలింగ్ కోసం కష్టపడిన తమకు తిరుపతి ప్రజలు చరిత్రలో నిలిచిపోయే మెజారిటీని ఇవ్వడం సంతోషకరంగా ఉందన్నారు. తిరుపతిలో ప్రధానంగా టిడిఆర్ బాండ్ల విషయంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో చాలామందికి అన్యాయం జరిగిందన్నారు. ఇటువంటి లాభాపేక్ష లేకుండా రోడ్ల విస్తరణలో భూమిని కోల్పోయిన వారికి టిడిఆర్ బాండ్లను అందిస్తామన్నారు. కమీషన్ల కోసం టిడిఆర్ బాండ్లను అక్రమ మార్గంలో వినియోగించిన వారిపై విచారణ చేసి చర్యలు తీసు కుంటామన్నారు. తిరుపతిలో డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపి యువతను కాపాడడానికి చర్యలు తీసుకుం టామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు అన్నా సంధ్యా యాదవ్, సీకే రేవతి, కల్పన పాల్గొన్నారు.



చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

శభాష్ ఆదిమూలం..

ఎమ్మెల్యేకు చంద్రబాబు ప్రశంస

ప్రజాశక్తి - పిచ్చా టూరు: 'శభాష్ ఆదిమూలం.. స్వపక్షం, విపక్షంలోని పలువురు సత్యవేడులో ఆదిమూలం అయితే అసాధ్యం అన్నారు. దాన్ని తలకిందులు చేస్తూ నీ రాజకీయ చతురతతో అందరినీ కలుపుకొని పోయి సుసాధ్యం చేసుకున్నావు..' అని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను అభినందించారు. శుక్రవారం గుంటూరు పార్టీ కార్యాలయంలో చంద్రబాబు నాయుడుని సత్యవేడు కూటమి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు తో మాట్లాడుతూ మీ నమ్మకాన్ని నిలబెట్టుకున్నామంటూ పుష్ప గుచ్ఛం ఇచ్చి కాబోయే ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు .

నాగాలమ్మకు పూజలు

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): రాష్ట్రంలో టిడిపి ఘన విజయం సాధించి రాష్ట్రానికి నాలుగో సారి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 12వ తేదీ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా నారావారి పల్లెలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి, నారా కుటుంబ సభ్యులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగాలమ్మకు గ్రామస్తులతో కలిసి పులివర్తి సుధా రెడ్డి పొంగళ్లు పెట్టి అమ్మవారిని పసుపు కుంకుమలు, పట్టు వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించి మొక్కులు తీర్చు కున్నారు. ఏ రంగం పేట గ్రామంలో నడివీధి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి 516 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. నారా కుటుంబ సభ్యులతో పాటుగా గ్రామస్తులు నారా ప్రతాప్ నాయుడు, నారా సుబ్రహ్మణ్యం నాయుడు, రాణమ్మ, అనార్కలి, భూపతి రాయల్, దేవీలాల్ రాయల్, చంగల్ రాయల్ ఆచారి, వేణు రాయల్, బొమ్మల కిషోర్



టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వకుళా మాత ఆలయంలో పాత కాల్వ గ్రామానికి చెంది న శివానందరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 105 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వి మునిశేఖర్ రాయల్, రోస్ రెడ్డి, ప్రభు,చిరంజీవి, సురేంద్రబాబు, విజయ్ కుమార్ పాల్గొన్నారు. రాయల చెరువు పేటలో మండల టిడిపి అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపి నాయకులు, గ్రామస్తులు గంగమ్మకు పొంగళ్ళు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదాసు మాధవయ్య, నాగభూషణం రాయల్, ప్రభాకర్ రాయల్, నాదముని యాదవ్, రామయ్య పాల్గొన్నారు.



సత్రవాడ ప్రవీణ్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ఘనంగా సత్రవాడ ప్రవీణ్ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మాజీ ఎమ్మెల్యే సత్రవాడ మునిరామయ్య కుమారుడు, టిడిపి యువనేత సత్రవాడ ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు నివాసంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఎస్‌సివి నాయుడు ఆశీస్సులను ప్రవీణ్ అందుకున్నారు. ఎస్‌సివి దిలీప్ నాయుడు, ఎస్‌సివి కిరణ్ నాయుడు, హరి నాయుడు, వినయ్, భాస్కర్ నాయుడు, నారాయణ యాదవ్, ధనంజయులు నాయుడు, ప్రభాకర్ నాయుడు, సుదర్శన్ నాయుడు పాల్గొన్నారు.

ఎస్‌వియూలో అక్రమాలపై విచారణ చేయాలి: ఆనంద్ గౌడ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): గత వైసిపి హయాంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరిగిన అక్రమ నియామకాలు, ఉద్యోగోన్నతులు, నిధుల దుర్వినియోగం పై న్యాయ విచారణ జరపాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉన్నత విద్యకు కేంద్రంగా ఉండాల్సిన ఎస్వీయూ గత ఐదేళ్లలో వైసీపీ కార్యాల యాలుగా మారిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యా మండలిలో పనిచేసిన హేమచంద్ర రెడ్డి చేసిన అక్రమాలపై విచారణ జరపాలన్నారు. ఎస్వీయూ పరిధిలో ఉద్యోగోన్నతుల విషయంలో నిబంధనలను పక్కనపెట్టి తమ స్వీయ అర్జనే లక్ష్యంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి వ్యవహరించారన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలకు అడ్మిషన్ కోసం ఇచ్చే గ్రేడింగ్‌లలో భారీ అవకతవకలు జరిగాయని, గుర్తింపు ఇవ్వడానికి భారీగా లావాదేవీలు జరిపారన్నారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత నిబంధనలకు విరుద్ధంగా ఎన్ఎంఆర్ పోస్టులను భర్తీ చేయడం, అవసరం లేకున్నా కోఆపరేటివ్ స్టోర్లో ఉద్యోగాల నియా మకం ఇలా అనేక



మాట్లాడుతున్న తెలుగుయువత నాయకులు

వ్యవహారాలను నడిపిన శ్రీకాంత్ రెడ్డిపై న్యాయ విచారణ జరిపితే పూర్తి వివరాలు వెలుగులోకి వస్తాయన్నారు. ఈ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధిలు శేషాద్రి నాయుడు, రామ్మోహన్, అశోక్, రమేష్, చందు చౌదరి, హరి పాల్గొన్నారు.

టిడిపి జిల్లా అధ్యక్షునికి సన్మానం



ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: టిడిపి జిల్లా అధ్యక్షులు సిఆర్ రాజన్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్‌లకు ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్యేలు భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ పలువురు నాయకులతో కలిసి సిఆర్ రాజన్, కోదండ యాదవ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ యాదవ్, వరదరాజుల యాదవ్, తుకారం రెడ్డి, రవి యాదవ్, దేవరాజుల నాయుడు పాల్గొన్నారు.

విజయోత్సవ సంబరాలు



ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని అగరం పంచాయతీలో శుక్రవారం చంద్రబాబు గెలుపుపై విజయోత్సవ ర్యాలీని క్లస్టర్ ఇన్‌ఛార్జ్ హేమాంబరగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని ఐదు గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీని ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించి చంద్రబాబు నాయుడు యొక్క చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌కట్ చేసి చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేసి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి నాయకులు బాబు నాయుడు, ఎస్.ఆర్.చంద్ర, ప్రకాష్, చంద్ర, గోపాల్, వెంకటాచలం, మంజునాథ్, రామచంద్రుడు, పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని నేర్చుకోవాలి

- ప్రధానోపాధ్యాయులు ధనంజయ రాజ

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: గ్రంథాలయాల ద్వారా పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయులు ధనంజయ రాజ అన్నారు. గురువారం బంగారుపాళ్యం మండల



కేంద్రంలోని గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతుల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు గ్రంథాలయ అధికారి శ్రీకాంత్ రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లీలావతి, సురేష్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో అన్ని వసతులు

- ప్రిన్సిపాల్ డాక్టర్ వందన త్రిపాటి

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: బంగారుపాళ్యం పివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వందన త్రిపాఠి అన్నారు. కళాశాలలో గురువారం విలేకరుల సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థులకు ప్రవేశాలు జరుగుతున్నాయని ఎంపీసీ, బైపీసీ, సిఇసి, హెచ్‌ఈసి, ఈఈటి, సిరికల్చర్, ఏటి కోర్సులు తెలుగు ఇంగ్లీష్ మీడియంలో కలవని కళాశాలలో తరగతి గదులు ప్రయోగశాల అనుభవం కలిగిన అధ్యాపకులు కలరని ఆసక్తిగల విద్యార్థులు సోమవారం నుంచి కళాశాల అడ్మిషన్లు జరుగునని కళాశాల సమయంలో సంప్రదించాలని కోరారు. కళాశాలలో వారికి కావలసిన కోర్సుల ఎంపిక చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలు కోసం 9573744170, 9491976265 నెంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు గిరిబాబు, హసీనా, శ్రీనివాసులు, చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

బిసిజి టీకాతో క్షయ లేని సమాజం : డాక్టర్ ప్రత్యూష

ప్రజాశక్తి-నిమ్మనపల్లి



బిసిజి టీకాపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బిసిజి టీకాతో క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ ప్రత్యూష అన్నారు. మండల వ్యాప్తంగా క్షయ వ్యాధిపై ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ, టిబి పర్యవేక్షకులు నాగిరెడ్డి ప్రజలకు అవగాహన కల్పిస్తూ బిసిజి టీకాలను వేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి లేని భారతదేశ లక్ష్య సాధన కొరకే వయోజన బిసిసి టీకాలను భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు మండలంలోని రెడ్డివారిపల్లి, ఎగువ మాచిరెడ్డిగారిపల్లె, రాచవేటి వారిపల్లెలలో పెద్దలకు టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో టిబి రాకుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వయోజన బిసిజి మరణాల తీవ్రతను నివారించడంలో బిసిజి టీకా చాలా సురక్షితమైనదని అన్నారు. రోగనిరోధక శక్తిని పెంచి, వయోజనులకు టిబి రాకుండా రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఎవరు ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా టీకా వేసుకోవచ్చని, 60 సంవత్సరాలు పై బడ్డ వారు, ధూమపానం అలవాటు ఉన్నవారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు (18 సం నుండి 60 సం లోపు), టిబి జబ్బుతో కోలుకున్న వారు, వారి కుటుంబ సభ్యులకు, 18 ఏళ్ల వయస్సు నుంచి తక్కువ బరువు ఉన్నవారు టీకాకు అర్హులని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, టిబి పర్యవేక్షకులు నాగిరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు దేవేంద్ర, ఎంఎల్‌హెచ్‌పి ప్రసూన, ఎఎన్ఎం కవిత, మమత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇంటాక్ బహుమతులు

ప్రజాశక్తి-కడప అర్బన్



విజేతల వివరాలను ప్రకటిస్తున్న చిన్నపరెడ్డి, సభ్యులు

జిల్లాకు చెందిన విద్యార్థులకు భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) రీజినల్ స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలో బహుమతులు లభించాయని సంస్థ జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి తెలిపారు. శుక్రవారం విజేతల వివరాలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీలోని ఇంటాక్ కేంద్ర కార్యాలయం 'మై మాన్యుమెంట్ సెర్చ్' పేరిట హైస్కూలు విద్యార్థులకు ఈ పోటీ నిర్వహించినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా వంద నగరాల్లో జరిగిన ఈ పోటీకి 12 వేల మంది హాజరయ్యారని తెలిపారు. కడపలో జరిగిన పోటీలో 110 మంది పాల్గొన్నారని, ఇందులో కడప నగరానికి చెందిన విద్యామందిర్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థిని 8వ తరగతికి చెందిన ఆర్.మహాలక్ష్మి, అదే పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి బి.దీక్షిత బహుమతులు సాధించారని వివరించారు. స్థానిక బాల వికాస్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌కు చెందిన ఏడవ తరగతి విద్యార్థి ఎన్.జియోన్ ప్రణుతి కూడా రీజినల్ స్థాయి బహుమతి సాధించినట్లు తెలిపారు. మరో వారం రోజుల్లో (పాఠశాలలు పునః ప్రారంభించిన తర్వాత) ఆయా పాఠశాలల్లో జరిగే సమావేశంలో విజేతలకు ఈ బహుమతులు, వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రీజినల్ స్థాయిలో మన జిల్లాకు మూడు బహుమతులు రావడం పట్ల కన్వీనర్‌తోపాటు ఇతర సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సభ్యులు జనార్ధన రాజు పాల్గొన్నారు.

'విభేదాలు వీడి సమన్వయంతో ముందుకు వెళతాం'

ప్రజాశక్తి-రామసముద్రం




మండలం కురిజల గ్రామంలో ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు టిడిపి నాయకుల మధ్య చిన్నచిన్న విభేదాలు నెలకొన్నాయి. ఈ తరుణంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు విజయ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి మునివెంకటస్వామి మాట్లాడుతూ గతంలో జరిగిన పరిణామాలు అన్ని ప్రక్కనపెట్టి సమన్వయంతో ముందుకెళ్లి ఎమ్మెల్యేతో కలసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధికి సమన్వయంతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఇకపై మండలంలో ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీకి కంచుకోటగా ఉన్న మండలానికి పూర్వవైభవం తీసుకొస్తామని అన్నారు. నేడు పార్టీ అధికారంలోకి వచ్చింది కనుక ఇలాంటి సమయంలో చిన్న చిన్న విబేధాలతో వెనకడుగు వేయకుండా నాయకులు, కార్యకర్తలు ముందుకెళ్లి పంచాయతి అభివృద్ధికి, మండల అభివృద్ధికి తమ సహకారాన్ని అందిస్తామని అన్నారు. భవిష్యత్తులో స్థానిక సంస్థ ఎన్నికల్లో తమ సత్తా చాటి పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని అన్నారు. కార్యక్రమంలో ప్రదీప్‌రెడ్డి, శంకర్ నాయుడు, తిప్పన్న ,శివ , సిసి వెంకటరమణ పాల్గొన్నారు.

చిగురిస్తున్న కెసి, కుందూ రైతుల ఆశలు

ప్రజాశక్తి - చాపాడు

గత ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులతో కెసి కాలువకు పూర్తి స్థాయిలో నీరు విడుదల చేయలేదు. కెసి పరిధిలో ఆరుతడి పంటలకే పరిమితం కావాల్సి వచ్చింది. ప్రస్తుతం మే నెల చివరి నుంచి రుతుపవనాలు పలకరిస్తుండటంతో వర్షాలు పడుతున్నాయి. వర్షాలు క్రమంగా పెరుగుతూ వస్తూ ఉండటంతో కెసి రైతుల ఆశలు చిగురిస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు రాజోలి ఆనకట్ట వద్ద నీటి మట్టం పెరిగి కుందూ నదిలోకి 7వేల క్యూసెక్కుల నీరు విడుదలైంది. కుందూ పరిధిలోని రైతులు పంటల సాగుకు సమాయత్తమవుతున్నారు. వరి వంగడాలను సేకరించే పనిలో నిమగ్నమౌతున్నారు. గత ఏడాది ఎగువ ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదు కావడంతో ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని ఉన్నతాధికారులు సూచించారు. కుందూ, పెన్నా పరిధిలో ఇప్పటికే రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై విత్తనాలు, ఎరువులు సేకరించే పనిలో పడ్డారు. సకాలంలో నీరు విడుదల అయితే కెసి, కుందూ పరిధిలో మండల వ్యాప్తంగా 16వేల ఎకరాలలో వరి పైరు సాగు అయ్యే అవకాశం ఉంటుంది.ప్రతినిధులతో పాటు టాటా స్ట్రైవ్ నుండి సీనియర్ ప్రాజెక్ట్ కన్సెల్టెన్సీ మేనేజర్ మార్కండేయులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు రాజంపేట ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో సంప్రదించాలని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బుద్ధప్రసాద్‌ను కలిసిన తులసినాథం నాయుడు



ప్రజాశక్తి-గంగవరం: తెలుగు పూర్వ అధికార సంఘం అధ్యక్షులు ఉప సభాపతి, అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్‌ను శుక్రవారం తెలుగు సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసినాథం నాయుడు, కార్యదర్శి పుష్ప మర్యాదపూర్వకంగా వారి స్వగృహం వద్ద కలిశారు. ఈ సందర్భంగా తులసినదం నాయుడు తెలుగు భాష పరిరక్షణకు కృషి చేయాలని నూతన విద్యా విధానం ప్రకారం పాఠశాల స్థాయిలో మాతృభాష మాధ్యమంలో బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని తమ వంతు తెలుగు భాషా పరిరక్షణకు సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం ద్వారా కోరినట్లు ఆయన తెలిపారు.

చౌక దుకాణాల వద్ద పడిగాపులు



ప్రజాశక్తి-సోమల: సోమలలోని దిగువ వీధిలో రామాలయం సమీపంలో గల చౌక దుకాణం వద్ద నిత్యావసర సరుకుల కోసం కార్డుదారులు మహిళలు ఉదయం నుంచి వేచి ఉండడం కనిపించింది. సర్వర్ మందకొడిగా ఉండడం, ఎన్‌డియు వాహనాల ద్వారా నిత్యావసర సరుకులు ఇంటి వద్దకే సరఫరా చేయకపోవడం వల్ల దుకాణాల వద్ద సరుకుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని మహిళలు అన్నారు. కాగా మండలంలో అనేక ప్రాంతాలలో ఇంటింటికి నిత్యావసర సరుకుల పంపిణీ సక్రమంగా జరగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మహిళలు చౌక దుకాణాల వద్ద పడికాపులు కాసి నిత్యవసర సరుకులు తీసుకోవాల్సి రావడం ఇబ్బందిగా ఉందని వాహనాల ద్వారానే ఇంటింటికి సరఫరా చేయాలని కార్డుదారులు కోరుతున్నారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం



ప్రజాశక్తి-వికోట: వీకోటలోని శాఖా గ్రంథాలయంలో గత కొద్దిరోజులుగా నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు ప్రతి రోజూ యోగా, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, మ్యూజికల్ చైర్స్ వంటి వివిధ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్‌లో మొదటి స్థానం జె.ప్రణవి, రెండవ స్థానం బాలాజీ, మూడవ స్థానం జె.అనిరుధ్ సాధించారు. డ్రాయింగ్‌లో చేతన్ రావ్, హాజీరా, కూల్సమ్‌లు మ్యూజికల్ చైర్స్ ఉమర్ అక్మల్, జైనబ్‌లు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ముఖ్య అతిథిగా స్థానిక శ్రీ కళా భారతి ఫౌండేషన్ అధ్యక్షులు వి.రఘుపతి విచ్చేసారు. ఆయన మాట్లాడుతూ పిల్లలు పుస్తకాలు చదవడం ప్రతిరోజు దినపత్రికలను చదవడం అలవర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది మొహ్మద్ వహబ్ పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి గజేంద్ర బాబు ఆధ్వర్యంలో గత నెల నుంచి విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులు శుక్రవారం ముగిసాయి. గజేంద్ర బాబు మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లీష్ అబాకస్ డ్రామా డ్యాన్స్ డ్రాయింగ్, పేపర్ క్రాఫ్ట్ తదితర కార్యక్రమాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చామని, ముగింపు చివరి రోజున విద్యార్థులందరికీ సర్టిఫికెట్ బహుమతులు అందజేశామని తెలిపారు. ఈ సంవత్సరం వేసిన వేసవి శిక్షణ శిబిరంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

తిరుపతిలో కూటమి విజయోత్సవం



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతి కొర్లగుంటలో జరిగిన కూటమి విజయోత్సవ సంబరాలకు స్థానిక నాయకులు మబ్బు దేవనారాయణరెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, జేబీ శ్రీనివాస్‌లు ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో విజయడంకా మోగించిన ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులకు నాయకులకు, కార్యకర్తలకు, ముఖ్యంగా దేశం కోసం ధర్మం కోసం అన్న నినాదంతో ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి ఓట్లు వేసి గెలిపించినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతి ఎమ్మెల్యేగా ఆరని శ్రీనివాసులుని అఖండ మెజారిటీతో గెలిపించిన సందర్భాన్ని పురస్కరించుకొని కొర్లగుంటలో చుక్కా నారాయణ, మునికృష్ణ కేశవ గౌతం హేమంత్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి కేక్ కట్ చేశారు. తిరుపతి పవిత్రతను ప్రశాంతతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా అందరిపై ఉన్నదని ప్రజలు స్వేచ్ఛగా జీవించేలా ఆధ్యాత్మిక నగరం మరింత అభివృద్ధి చెందేలా సమిష్టిగా కృషి చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు మోహన్, వెంకటముని, బాబు, నాదముని, కుమార్, చంద్ర, మధు, భాస్కర్, లక్ష్మి రోజా జాహ్నవి పాల్గొన్నారు.

రహదారికి లైట్లు.. ఇక వుండవు పాట్లు

- సంతోషం వ్యక్తం చేస్తున్న వాహనదారులు
- రహదారి లైట్లులేక గాలిలో కలిసిన ప్రాణాలు



రహదారి లైట్లను ఏర్పాటు చేయడానికి తీసుకువచ్చిన స్తంభాలు

సంతోషం వ్యక్తం చేస్తున్న మంగళం ప్రాంత ప్రజలు..

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడి మార్గానికి ఓ చరిత్రే ఉంది. ఒకప్పుడు బండి బాటగా పేరొందిన నుంచి కరకంబాడి మార్గం నేడు రాష్ట్ర రహదారిగా గుర్తింపు పొందింది. నాటి నుంచి నేటి వరకు దశలవారీగా తిరుపతి-కరకంబాడి మార్గం అనేక రూపురేఖలను సంతరించుకుంది. తిరుపతి నగరానికి సుదూర ప్రాంతాలైన హైదరాబాద్ వంటి ప్రాంతాల నుంచి రావాలన్న, పోవాలన్న ఈ మార్గంలో ఎక్కువగా అనుసరిస్తుండడంతో తిరుపతి-కరకంబాడి మార్గానికి గడిచిన రోజుల్లో ప్రభుత్వాలు తమదైన శైలిలో ముస్తాబు కూడా చేశాయి. ప్రతిష్టాత్మకమైన సైన్స్ కాంగ్రెస్ నిర్వహణకు తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ వేదిక కావడంతో విమానాశ్రయం నుంచి కరకంబాడి మార్గం మీదుగా ఎస్వీ య ు ా ని వ ర్సి టీ చేరుకునే అతిథుల కోసం ఈ మార్గంలో రోడ్డుకు ఇరువైపులా పూల చెట్లను, బస్ స్టాప్‌లను యుద్ధ ప్రాతిప దికన అధికారులు ఏర్పాటు చేసి ముస్తాబు చేశారు. అయితే కాలానుగుణంగా అవన్నీ కనుమరుగయ్యాయి.



స్తంభాల ఏర్పాటుకు యంత్రంతో తీస్తున్న గొయ్యి

తిరుపతి నగరపాలక సంస్థ పరిధి వరకే ఇప్పటివరకు రహదారి లైట్లు అమర్చారు. దీంతో లీలామహల్ కూడలి నుంచి మంగళం పరిధి ప్రారంభం అయ్యే వెంకటేశ్వర కాలనీ వరకు మాత్రమే రహదారి లైట్లు అధికారులు అందు బాటులోకి తీసుకువచ్చారు. అక్కడి నుండి వెంకటాపురం, కరకంబాడి వరకు ఎక్కడ రహదారి లైట్లు లేవు. అక్కడక్కడ రోడ్డు వెంబడి ఉన్న ఇళ్ళ, దుకాణాల వెలుగులే ఆధారంగా ప్రయాణికులు ప్రయాణాన్ని సాగించాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో అధికారులు 6.5 కిలోమీటర్ల దూరం రహదారి లైట్లు ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభించారు. ఈ పనులు చేపట్టడం వల్ల మంగళం ప్రాంతంలో నివసించే వేలాదిమందికి ఎంతో ఉపయోగకంగా ఉంటుందని స్థానిక ప్రజానీకం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వెలుగులు లేని కారణంగా..

తిరుపతి-కరకంబాడి మార్గంలో లీలా మహల్ హోటల్ నుంచి వెంకటేశ్వర కాలనీ వరకు తిరుపతి నగర పాలక సంస్థ డివైడర్ లైట్లను ఏర్పాటు చేసింది. అక్కడి నుంచి కరకంబాడి వరకు ఎటువంటి విద్యుత్తు లైట్లు లేకపోవడంతో గతంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయి. మంగళం పరిధిలోని పంచాయతీల కాలనీలకు ఆనుకుని ఉన్న తిరుపతి-కరకంబాడి మార్గం పైకి ప్రజలు వచ్చి రోడ్డు ప్రమాదాలకు గురైన సందర్భాలు అనేక ఉన్నాయి. కొంతమంది ఈ రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు సైతం కోల్పోయారు. ఇప్పటికైనా అధికారులు రహదారి లైట్లను ఏర్పాటు చేస్తున్నందుకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్వీయూలో రాజకీయ ప్రతీకార కక్షలు

- విద్యార్థి సంఘాల బెదిరింపులకు ఎస్వీయూ రిజిస్ట్రార్ మహమ్మద్ హుస్సేన్ రాజీనామా
- ఎస్వీయూలో మరుకొందరు ఉన్నతాధికారులకు బెదిరింపు కాల్స్



ప్రజాశక్తి-తిరుపతి బ్యూరో: గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులు తాము చేయము ప్రజలకు భద్రత కల్పిస్తామని స్టేట్మెంట్తో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కూటమి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ప్రతీకార కక్షలకు దాడులకు అభద్రత భావానికి తెరలేపింది. ప్రభుత్వం ఇంకా ఏర్పాటు కాక ని కూటమి అభ్యర్థుల కూటమి అభ్యర్థుల నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం శ్రీకారం చేయకమునుపే కూటమి విద్యార్థి సంఘాల నేతలు రిజిస్ట్రార్ బెదిరింపులతో తప్పని పరిస్థితుల్లో రిజిస్ట్రార్ ఆచార్య ఓఎండి హుస్సేన్ రాజీనామా చేసినట్లు తెలుస్తుంది. అదేవిధంగా బీసీ ఇతర ఉన్నతాధికారులు వెంటనే రిజైన్ చేయాలని చరవాణి ద్వారా అభ్యర్థులకు పాల్పడుతున్నట్లు సమాచారం వీలైతే రాజీనామా చేయకపోతే కూటమి ఆధ్వర్యంలోని విద్యార్థ్హ సంఘాల నేతలు ప్రత్యక్ష దాడులకు సైతం సిద్ధమని ప్రకటించారని వివర్సిటీలో వివిధ వర్గాలు కూడా వస్తున్నాయి. రాష్ట్రాన్ని వైసిపి రౌడీ మూకలు దాడుల నుంచి కాపాడుతామని, ప్రజలకు భద్రతా భావాన్ని కల్పిస్తామని పదేపదే చెప్పిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వారి యొక్క స్టేట్మెంట్లు పూర్తిస్థాయిలో ఎస్వీయూలో అమలు చేయడం లేదని పాటించడం లేదని తెలుస్తుంది. ప్రభుత్వం ఏర్పాటు కాకమునుపే ఇలాంటి ఉన్నతాధికారులపై విద్యార్థి సంఘాల నేతలు కూటమి విద్యార్థి సంఘాల నేతలు దాడులకు పాల్పడడం బెదిరింపులకు పాల్పడడం ఆసాంఘిక అహేతుకమైన చర్యగా వివిధ యూనివర్సిటీ వర్గాలు మేధావులు చెబుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటులో ఒకే సామాజిక వర్గం మాత్రమే సహాయ సహకారాలు అందించిన అందించింది అనడం మూర?త్వం అని వర్సిటీ వర్గాలు పేర్కొంటున్నాయి. అన్ని సామాజిక వర్గాల సమైక్యతతో ఓట్లు రావడంతోనే ప్రస్తుత కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో అన్ని వర్గాల పాత్ర ఉందని మేధావులు చెబుతున్నారు. అయితే శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో కూటమి విద్యార్థి సంఘాల నేతలు పలువురు అధికారులకు చరవాణి ద్వారా బెదిరింపులను రాజీనామా చేయాలని బెదిరిస్తున్నట్టు తెలుస్తుంది. కొంతమంది వర్సిటీ సీనియర్ ఆచార్యులు ఇది సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఎస్యు ఉపకులపతి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి కి రిజిస్టర్ పదవికి రాజీనామా చేయాలని వినతి పత్రం కూటమి విద్యార్థి సంఘాలు ఇవ్వడం జరిగింది. ఇందులో రాజకీయ ప్రతీకార కక్ష లు ఎస్వియులో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ వెనువెంటనే ఎస్వియు రిజిస్ట్రార్ ఆచార్య ఓఎండి హుస్సేన్ కు బెదిరింపు కాలు రావడంతో మెయిల్ ద్వారా విసికి రాజీనామాను సమర్పించారు.

శుక్రవారం ఎస్వీయూ ఛాంబర్ లో గతంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఇంటర్వ్యూలలో తొలగించిన, కోర్టుకెళ్లిన 22 మందికి పోస్టింగ్ ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చేందుకు కూటమి విద్యాసంఘాల నేతలు విసి ఛాంబర్ కి వెళ్లారు. ఇందులో కొంతమంది కూటమి విద్యార్థి సంఘాల బయట వ్యక్తులు విసి పదవికి రాజీనామా చేయాలని వైసిపి కార్యకర్తలా ఉన్నారని తీవ్రమైన పదజాలంతో దూషించి రాజీనామా చేయాలని, లేకుంటే నారా లోకేష్ తో ఫోన్ చేయించి రాజీనామా చేయిస్తామని హెచ్చరించారు. ఒక్కసారిగా వర్సిటీలో రాజకీయ ప్రతీకార కక్షల ధోరణి విష్పష్టంగా బయటపడింది. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ఉన్నతాధికారులకు ఇలాంటి బెదిరింపులు రావడం సరైన పద్ధతి కాదని, గత ప్రభుత్వం చేసిన తప్పులే ఈ ప్రభుత్వం విద్యార్థి సంఘాల నేతల ద్వారా చేయించడం దారుణమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికైనా కూటమి అధినేతలు తమ యొక్క విద్యార్థి సంఘాల నేతలకి సమయమనం పాటించాలని రాజ్యాంగబద్ధంగా నీతి, నియమాలను పాటించాలని సూచించాలని, లేనిపక్షంలో ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలలకి ప్రభుత్వం పైన ప్రజలకు నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని వర్సిటీ మేధావులు ఉన్నత వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: -చెన్నై శంకర్ నేత్రాలయ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ మురళీకృష్ణ డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మండలం కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కంటి ఆపరేషన్‌కు ఆధార్ కార్డ్ వెంట తీసుకురావాలని, ఉచితంగా ఆపరేషన్ చేయడంతో పాటు రానూపోనూ ఖర్చులు కూడా అందిస్తామని తెలిపారు.

టిడిపి పాలనలోనే అభివృద్ధి

- టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: టీడీపీ పాలనలోనే రాష్ట్రం, జిల్లాలో అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా తాము జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న కాలంలో జిల్లా పరిషత్ సమావేశ భవనాన్ని నిర్మించడం జరిగిందన్నారు. జిల్లాలోని 66మండలాల్లో జిల్లా పరిషత్, ప్రభుత్వ నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు త్రాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. ఒక్క అవకాశం అంటూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో రాక్షస పాలన సాగించారని అందుకే ప్రజలు 2024ఎన్నికల్లో 14 సీట్లకే పరిమితం చేశారని తెలిపారు. అభివృద్ధిని కోరుకున్న రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం కూటమికి 164స్థానాల్లో విజయం అందించారని ప్రజలు తమ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు జయచంద్ర నాయుడు, మోహన్ రాజ్, శశికర్ బాబు, మేషక్ పాల్గొన్నారు.